# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక నవంబరు. 2015 ₹ 25

ISSN 2454-4329



టంగుటూరి సూర్యకుమారి
"మా తెలుగుతల్లికి మల్లెపూదండ..."

# మిసిమి
మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**
***- Dammapada.***


**సంపుటి 26 నవంబర్ 2015 సంచిక 11**

*ప్రధాన సంపాదకుడు*
చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*సంపాదకుడు*
వల్లభనేని అశ్వినీకుమార్

*సహాయ సంపాదకుడు*
కాండ్రేగుల నాగేశ్వరరావు

*సాంకేతిక సహాయకులు*
పడవల ఉమాశంకర్, చేపూరి రమేష్,
మహమ్మద్ కుద్రాముద్దీన్ జీ షాన్, వెల్దండ రమేష్,
వేముల రాణి, సారిక నిర్మల,
నీలకంఠం నరసరాజు

*సంస్థాపక సంపాదకులు*
**రవీంద్రనాథ్ ఆలపాటి**

*Printed & Published by*

**Bapanna Alapati**
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536. Cell: 994 651 6567
E-mail : misimi_monthly@yahoo.in
www.misimimonthly.com
e-magazine : www.kinige.com/misimi

ప్రతి : ₹ 25 సంవత్సరానికి : ₹300
విదేశాలకు ప్రతి : $ 2.50 సంవత్సరానికి : $ 25

| Library of Congress Control Number LCCN 91-903060 | ISSN 2454-4329 |
|---|---|


## ఈ నెల...


నిష్కామకర్మ ........ 5
వెల్చేరు వారి కన్యాశుల్కంతో గురజాడ గతి ........ 7
*- వి.వి.న. మూర్తి*
సంగీత చూడామణి – శ్రీరంగం గోపాలరత్నం ........ 16
*- ఇంద్రగంటి జానకీబాల*
కేరళ మహానాట్యం కథకళి ........ 21
*- డా॥ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి*
తెలుగులో రేడియో నాటక రచన ........ 25
*- జీడిగుంట రామచంద్రమూర్తి*
శిథిలాలు చెప్పిన కథనాలు ........ 30
*- డా॥ ఈమని శివనాగిరెడ్డి, స్థపతి*
సాహిత్యం – ఒక కళ (సొంత ఆలోచనలు) ........ 41
*- ఆర్థర్ షోపెన్‌హావర్*
మరపురాని మధుర క్షణాలు ........ 46
*- శివరాజు సుబ్బలక్ష్మి*
తెలంగాణా సమర సాహిత్యం ........ 53
*- ఆరుద్ర*
మానవ నిర్మిత మహాసాగరం – నాగార్జున సాగరం ........ 61
*- కె. వెంకటేశ్వర్లు*
తత్త్వం విశ్వజనీనమా? ........ 67
*- డా॥ కె. సచ్చిదానంద మూర్తి*
జీనోమ్ కథనమ్ ........ 70
*- ము.పా.సా.*
ఇరానీ హోటల్లో విశ్వకళాపీఠం ........ 75
*- సుంకోజి దేవేంద్రాచారి*
శివకవుల సమాజ దర్శనం ........ 78
- దామెర వేంకట సూర్యారావు
ఆశుకవిత – అవధాన ప్రక్రియ ........ 81
*- డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం*
అధిక్షేప సాహిత్యం ........ 89
*- కర్లపాలెం హనుమంతరావు*
ప్రపంచంలో తొలి సూక్ష్మికలు: కేటో ఉత్తరాలు ........ 92
*- డా॥ కొల్లూరు లావణ్య*
కమ్మతెమ్మెరలు – వేదిక ........ 94
పుస్తక పరిచయం ........ 96


*ముఖచిత్రం* : దేవికారాణి చౌదరి ... చిత్రకారిణి:శివరాజు సుబ్బలక్ష్మి
*రెండవ అట్ట* : టంగుటూరి సూర్యకుమారి ... చిత్రకారుడు:లుడ్విల్
*మూడవ అట్ట* : పయనమయిన ప్రియతమా... " : ఏ.ఎల్. బాషమ్
*నాల్గవ అట్ట* : కొండపల్లి శేషగిరి రావు ... " : సుదర్శన్

అట్టతో కలిపి 100 పుటలు *వివరాలు : 50 వ పుటలో...*

*" Only Rocks can endure..."  అని రెడ్ ఇండియన్ల నానుడి !*

*చరిత్రలో చిరకాలం నిలిచేవి శిలలతో నిర్మించబడిన కట్టడాలే. భూమి మీద తన ఉనికిని భావితరాలకు తెలియజేయడానికి గుహల నివాసం మొదలు కొండలు, బండలు తొలిచి, తరువాత శిల్పాలుగా మలచి, తన చరిత్రను, సంస్కృతిని నిక్షిప్తం చేసి వెళ్ళిపోయాడు మన ముందు కాలాల మానవుడు. అవి అప్పటి సాంకేతిక పరిజ్ఞానం, ఇప్పటితో పోలిస్తే ఎంత పరిమితమైనా, ఆ ప్రణాళికా రచన, నిర్మాణ కౌశలం, అంకిత భావం, అంతులేని త్యాగాలు, పరిపాలకుల, ప్రజల సంకల్పాలు ఎంత దృఢమైనవో – ఇప్పటికీ మిగిలివున్న శిల్పాలు, ఆలయాలు మన కళ్లముందు నిలిచిన సాక్ష్యాలు. కోణార్క సూర్యదేవాలయం దాదాపు వేయి సంవత్సరాలైనా ఎన్నో తుఫాను తాకిడులను తట్టుకొని ఇంకా మిగిలిఉన్న ఆనవాళ్లు, ఆ ఆలయ శిథిలాలు ఏకరువు పెడుతున్న కథనాలు – అంత వివరంగా రికార్డు చేసిన లెక్కలు – మనలనే కాదు, ఇప్పటి అకౌంటెంట్ జనరల్ విభాగాలను ఆశ్చర్యంలో ముంచక మానవు.*

*జవహర్‌లాల్ నెహ్రూ శంఖుస్థాపన సమయంలో 'నాగార్జునసాగర్' ను Modern Temple గా అభివర్ణించారు. ఇదీ చాలావరకు రాళ్లతో నిలబెట్టిన మహాసాగర నిర్మాణమే. దీని వివరాలు కూడా ఆశ్చర్యం గొలుపుతాయి. 'యుద్ధాలు నీటికోసమే జరుగుతాయి' అన్నది, బుద్ధుని కాలం నాటి రోహిణి నదీజాలాలనుంచి పునరావృతం అవుతూనే వుంది. ఎటొచ్చీ ఇప్పుడు వీటిమీదే రాజకీయాలు బతకటం శోచనీయం.*



సరోజినీదేవి నాయుడు - నెహ్రూ : సేవాకార్యక్రమంలో

*'మహాకవి' గా గత వంద సంవత్సరాలు, చెలామణి చేయబడుతూ వస్తున్న 'గురజాడ', ఆయన 'కన్యాశుల్కం' ఇప్పుడు పునర్మూల్యాంకనం చేయబడుతోంది. వి.వి.న మూర్తి వివరంగా విచారించిన ఈ వ్యాసంపై పాఠకులు తప్పక స్పందించ గలరని ఆశిస్తున్నాం !*

*ఆ మధ్య మద్రాసు వెళ్ళినప్పుడు ఏనుగు సీతారామరెడ్డి గారు కలిసారు. ఎనభైయేళ్ల వయసులో కూడా ఉత్సాహంగా మాతో రెండు రోజులు గడిపి కొంతమంది ప్రముఖులను పరిచయం చేశారు. ఆ సందర్భంలో ఆయన మద్రాసు పూర్వరంగంలో ప్రసిద్ధిగాంచిన తెలుగు ఆడబిడ్డలను గుర్తుచేశారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, రుక్మిణీ అరుండేల్, బాల సరస్వతి, ముత్తు లక్ష్మిరెడ్డి, ఆచంట రుక్మిణీ లక్ష్మిపతి, టంగుటూరి సూర్యకుమారి, చోరగుడి అమ్మనరాజు; వీరంతా స్త్రీ జనోద్ధరణలో ఎంత ప్రముఖ పాత్ర వహించారో **మిసిమి** పాఠకులకు తెలియని విషయం కాదు.*

*హైదరాబాదులో తమ 'బంగరు గడప' ను చదువుల తల్లికి అప్పగించిన సరోజినీ దేవినాయుడు ఎంతటి మహనీయురాలో మనందరికి తెలుసు. ఏ వాదాలతో అవసరం లేకుండా తమ ప్రతిభతోనే వీరంతా సేవారంగంలో తరించారు. మనం మరొక్కసారి వీరందరినీ గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. **మిసిమి** రాబోయే సంచికల్లో ఈ సంకల్పం నెరవేరగలదని ఆశిస్తాము.*

*నవంబరు 4వ తేది **'మిసిమి'** కి చాలా ముఖ్యం – అది ఆలపాటి రవీంద్ర నాథ్ పుట్టిన రోజు. గత సంవత్సరం **'మిసిమి'** పాతికేండ్ల పండుగ జరుపుకుంది. ఆ సందర్భంగా విడుదల చేసిన 'Silver Jubilee Presentation of Misimi...' You Tube లో చూడవచ్చు.*

**– సంపాదకులు**



ఆలపాటి రవీంద్రనాథ్

# నిష్కామకర్మ

**ఏకః స్వాదు న భుంజీత**
**ఏకశ్చార్థన్న చింతయేత్**
**ఏకే నగచ్ఛే దధ్యానం**
***నైకః సుప్తేషుజాగృయాత్***

మనకు విదురనీతి ఉంది: రుచిగల పదార్థాలను పరులకు పెట్టకుండా ఒక్కళ్ళే తినగూడదనీ, ఒంటరిగా కర్తవ్యాలను గురించి ఆలోచించగూడదనీ, ఒంటరిగా దోవనపడి పోకూడదనీ, లోకమంతా నిద్రించేప్పుడు నిశాచరుడిగా మెలగకూడదని విదురుడు చెప్పాడు. సాహిత్య సేవకులకు కూడా ఈ సూత్రం వర్తింపచేయవచ్చు. రచయితలు చాలామంది ఉండొచ్చు. కాని ఉత్తమ రచయితలు తక్కువమందే ఉంటారు. పాఠకులు కొల్లలుగా ఉండొచ్చుకాని, ఉత్తమ పాఠకుల సంఖ్య, ఉత్తమ రచయితల సంఖ్యకన్నా తక్కువగా ఉంటుంది. చాలామంది తెగ చదివేస్తారు. దానివల్ల వీరికి ఎంత ఉపయోగం ఉంటుందో తెలియదు. కాని, తాము చదివిన సాహిత్యంలో మంచిని గూర్చి పదుగురికీ చెప్పే నేర్పు కొరవవడంవల్ల చాలామంది పాఠకులు సంపాదించుకున్న జ్ఞానం 'జీర్ణమంగే సుభాషితం'లాగే ఉండిపోతుంది. తాము చదివిన సాహిత్యంలో మంచిని నలుగురికీ పంచాలన్న ఆలోచన, అలా పంచడానికి మార్గం, ఆ మార్గం వెతుక్కునే ఓపిక చాలా తక్కువమందికి ఉంటుంది. ఆ తక్కువమందిలో ఆలపాటి రవీంద్రనాథ్ ఒకరు.

మంచి దర్శకుడల్లా మంచి నటుడు కానక్కరలేనట్టే మంచి సంపాదకుడల్లా రచయిత అయి ఉండనక్కరలేదు అని నాలుగు దశాబ్దాల పైనుంచి నిరూపిస్తున్నారు ఆలపాటి రవీంద్రనాథ్. నాలుగున్నర దశాబ్దాలుగా ఆయనకు పత్రికాప్రచురణతోనూ, సంపాదకత్వంతోనూ సంబంధం ఉంది. 1947 ప్రాంతాల్లో ఆయన *జ్యోతి* పక్షపత్రిక నడిపేవారని ఈ తరం వారికి తెలియకపోవచ్చు. కాని ఇప్పుడు లబ్ధప్రతిష్ఠులైన రచయితలందరూ అప్పటి *జ్యోతి* నిచ్చెన మెట్లెక్కి వచ్చినవారే. ఆయన తమ సమకాలీన సంపాదకులకన్నా చాలా భిన్నంగా ఆలోచిస్తారు. ఏటికి ఎదురీదటం ఆయన తత్వం. వాలున పడిపోయే అనుకూల మనస్తత్వం కాదాయనది. ఈ ధోరణివల్ల ఆయన ఇబ్బందులు పడ్డారు. ఆయన *రేరాణి* పత్రిక నడిపినప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1947లో ఆయన *రేరాణి*లో కుటుంబ నియంత్రణగూర్చి ఎం.ఎన్. రాయ్ భార్య, శ్రీమతి ఎలెన్ రాయ్ రాసిన వ్యాసాన్ని, హావెలాక్ ఎల్లీస్ రచనలను ప్రచురించినందుకు ఆయన ప్రాసిక్యూషన్‌కు గురయ్యారు. జనాభాకు, అభివృద్ధికీ విడదీయరాని సంబంధం ఉంది అని వాదిస్తూ ఎలెన్ రాయ్ ఆ వ్యాసంలో రాశారు. ఇప్పుడైతే కుటుంబ నియంత్రణ పాటించడహో అని దండోరా వేస్తూ తిరుగుతున్నాం. కాని సంతు కలగడం సృష్టి లక్షణం, నియంత్రించడానికి మనమెవరం అనుకునే రోజులవి. అందుకే ప్రభుత్వం ఆయనమీద ప్రాసిక్యూషన్ నడిపించింది.

ఎన్ని అవాంతరాలు వచ్చినా రవీంద్రనాథ్ ఉత్తమ సాహిత్యాన్ని ప్రోదిచేయడం మానుకోలేదు. ఏడు పదుల వయసు దాటిన తర్వాత కూడా ఆయన పత్రికా ప్రచురణ ఆపలేదు. ఉత్తమ అభిరుచి గల ***'మిసిమి'*** పత్రికను ఆయన వ్యయ, ప్రయాసలకోర్చి నడుపుతున్నారు. ఈ పత్రిక అనేక కారణాలవల్ల విలక్షణమైంది. దీనికి సర్క్యులేషన్ జాడ్యం అంటలేదు. మానింది మందులాగా, అమ్మింది పత్రికలా అయిపోతున్న ఈ రోజుల్లో అమ్మకాలతో సంబంధం లేకుండా ఉత్తమాభిరుచిని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన పత్రిక ***'మిసిమి'.*** లాభాలు లేవు కాబట్టి బ్లాటింగ్ పేపర్‌కు భేషుగ్గా సరిపోయే కాగితంమీద కాకుండా ముట్టుకుంటే

మాసిపోతుందని భయపడాల్సిన మేలిమి కాగితంమీద రంగుల ముఖచిత్రంతో రవీంద్రనాథ్ ఈ పత్రికను తీసుకొస్తున్నారు. ఈ పత్రికలో కథలు లేవు. కవిత్వం లేదు. క్రైమ్, సెక్స్ తబిసీళ్ళు లేవు. కాని ఈ పత్రిక మేధావులను ఆకట్టుకుంటుంది.

పురాణం సుబ్రహ్మణ్యశర్మ మధురవాణితో గురజాడనీ, కందుకూరినీ, రామస్వామి చౌదరినీ, విశ్వనాథనీ ఇంటర్వ్యూ చేయించడం ఆలోచనాపరులను ఆకట్టుకుంది. తెలుగులో ఈ ప్రక్రియను ఇదివరకు బాగా వాడుకున్నది *కాకతీయ పత్రిక*. అందులో రాజకీయనాయకుల కల్పిత ఇంటర్వ్యూలు ప్రకటించేవారు. *శంకర్స్ వీక్లీ*లో ఎం. చలపతిరావు కూడా ఇలాంటి ప్రక్రియను బాగా వాడుకున్నారు. పురాణంవారు **'మిసిమి'** లో ఈ ప్రక్రియను అద్భుతంగా నిర్వహిస్తున్నారు. కల్పిత ఇంటర్వ్యూలకు ఎన్నుకున్న వ్యక్తుల బలాన్ని, బలహీనతలను బయటపెట్టటానికి ఇది మంచి ఉపకరణం.

మేధావుల మెతకలు కూడా ప్రపంచంలోని ప్రముఖుల జీవితాల్లోని చీకటి వెలుగులను చూపేదే. ఈ శీర్షికలమీద వచ్చే వివాదాలను కూడా రవీంద్రనాథ్ నిర్మొహమాటంగా అచ్చేస్తున్నారు. చాలా పత్రికలు డబ్బుల్లేక ఆగిపోతాయి. ఈ పత్రికకు డబ్బులు రావడంలేదు కానీ దీని నిర్వహణవల్ల కలిగే నష్టాన్ని భరించడానికి సిద్ధపడే రవీంద్రనాథ్ 'మిసిమి'ని నడుపుతున్నారు. ఆయనకు సొంత ప్రెస్ ఉండటం కొంత అనుకూలమైన అంశం కావచ్చు కాని బియ్యం మిల్లులున్నవారు అందరూ బియ్యం ధర పదిపైసలైనా తగ్గించడంలేదుకదా. అమ్మకాలు, లాభాలు లేవని ఆయన రచయితలచేత వెట్టి చాకిరీ చేయించుకోవడంలేదు, పారితోషికం పంపుతున్నారు.

*రవీంద్రనాథ్ ఉత్తమ పాఠకుడు. ఈ అభిరుచిని పెంపొందింపచేయడానికి సంపాదకునికి ఉండాల్సిన లక్షణాలన్నీ ఆయనకున్నాయి. ఏ రచనను ఎలా ఉపయోగించుకోవాలో ఆయనకు బాగా తెలుసుననడానికి* ***'మిసిమి'*** *చక్కటి ఉదాహరణ.*

*అందుకే అది ఆలోచనాపరుల్ని ఆకట్టుకుంటోంది.* ***'మిసిమి'*** *పదికాలాలపాటు నడిచేట్టు చూసుకోవలసిన బాధ్యత రచయితలది, పాఠకులది.*

ఆంధ్రభూమి
ఆదివారం, ఫిబ్రవరి 23, 1992


పెన్మెత్స హరిశ్చంద్ర రాజు....

పెన్మెత్స హరిశ్చంద్రు రాజు....

వీరు 'మిసిమి' మొదటి సంచికనుంచి పాఠకులు – అన్ని పత్రికలు పాతికేండ్ల నుండి శ్రద్ధగా దాచిపెట్టి ఉంచారు. గత సంవత్సరం నవంబరు-4 న జరిపిన 'మిసిమి' పాతికేండ్ల పండుగలో పాల్గొని సభకు నిండుదనం తెచ్చారు. మొన్నీమధ్య ఒకరోజ 'మిసిమి' కార్యాలయానికి ఫోన్ చేసి నాతో మాట్లాడుతూ... 'బాబూ, నా ఆరోగ్యం బాగోలేకుండా ఉంది. పత్రికలన్నీ నా చుట్టూ వున్నాయి. మీరు ఒకసారి వచ్చి, వీటిని జాగ్రత్తగా తీసుకువెళ్ళండి. 'మిసిమి' గ్రంథాలయంలో పెట్టండి. పత్రిక పంపటం ఆపకండి. ఇంకా చదవగలను....'

అంటూంటే నా కళ్ళు చెమ్మగిల్లాయి. – ఎ.కె.



వెల్చేరు వారి కన్యాశుల్కం తో

# గురజాడ గతి

- వి.వి.న. మూర్తి

భారతదేశాన్ని సంస్కృతిపరంగా – మతపరంగా వెన్ను విరగ్గొట్టటానికి రచించిన వలస పాలకుల Grand Design లో భాగమయిన బ్రహ్మసమాజం, వీరేశలింగపు సంస్కరణలు, గురజాడ – *కన్యాశుల్కం* – అదీ వలసరాజ్యంలో రాజముద్ర వేయించుకున్న ఓ జమీందారు ప్రాపకంలో వ్రాసిన ఈ నాటకం – గత వంద సంవత్సరాలుగా తెలుగు ప్రజలు, అభ్యుదయవాదులమని వీపులు చరుచుకుంటూ ఈ నాటకాన్నే మోస్తున్న వర్గాలు – ఇప్పుడు ఉలిక్కిపడవలసిన సమయం ఆసన్నమయిందా? ఇవన్నీ చర్చకు వస్తున్నాయి – Girls for Sale - (Brides for sale కాదు), నాటకాన్ని ఆంగ్లంలోకి తెస్తూ అనువాదకర్త రాసిన ముందు – మధ్య – చివర మాటల్లో సారాంశం – దానిపై వి.వి.న. మూర్తి ఒదిగి ఒదిగి రాసిన విమర్శ అనబడే విపులీకరణలో....

గురజాడకు మహాకవి అని కితాబు ఎవరు ఇచ్చారు? ఆయన రాసిన కవిత్వం ఏమిటి? నాటకం రాస్తే మహాకవి అంటారా? ఇవన్నీ ఇప్పుడు చర్చకు వచ్చే విషయాలే....

వెల్చేరు 1974లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. కోసం తెలుగులో “కవితా విప్లవాల స్వరూపాలు” అన్న పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. విశాఖపట్నంలో వారున్న కాలంలో నగరం విప్లవ భావాలతో ఉత్తేజితంగా ఉండేది. ఆ సమయంలో శ్రీశ్రీ షష్టిపూర్తి జరిగింది. విశాఖ విద్యార్థుల పేరుతో ఓ కరపత్రం వెలువడింది. అది “రచయితలారా మీరెటు” అని ప్రశ్నించింది. ఆ కరపత్ర రచయితల పేరులో వెల్చేరు వారి పేరు వినిపించేది. వారి పరిశోధనా గ్రంథం తెలుగులో అత్యుత్తమ పరిశోధనా గ్రంథాలలో తొలి అయిదింటిలో ఒకటని చెపుతుంటారు. తొలి మూడింటిలో ఒకటని నేను భావించేవాడిని. ఆ గ్రంథనామంలో “విప్లవాలు” అన్న పదంతో చెప్పిన భావనపై కొన్ని సందేహాలు, కొంత అసమ్మతి నాకు ఉండేవి. ఆ పుస్తకం వామపక్షాలకు చెందిన విశాలాంధ్ర 1978లో ప్రచురించింది. అదే ప్రతిని 1988లో HBT, 2009లో సవరించిన ప్రతిని తానా అమెరికా ప్రచురించాయి. ఇలా ఒక కాలంలో తెలుగు మార్క్సిస్టులతో ఎంతోకొంత భావసామీప్యతగల వీరు ఇటీవలికాలంలో మారారని వింటూనే ఉన్నాం. మారటం సహజం.

ఆలోచనలో, అవసరాలో మనుషులని మారుస్తాయి. వీరిలో మార్పు ఏ స్థాయిలో ఉంది, వీరు జీవిస్తున్న ప్రజాస్వామ్య అమెరికా వీరిని ఎంతవరకూ ప్రభావితం చేయగలిగిందన్నది ఆసక్తికరమైన అంశం. ఆ అంశాన్ని పరిశీలించాలన్న అనివార్యత కలిగించింది అంతర్జాతీయ పాఠకులకు అందుబాటులోకి తెచ్చిన *కన్యాశుల్కం.* 80 ఏళ్ల వయసున కూడా వీరు అంతర్జాతీయ వేదిక పై తెలుగు సాహిత్య దీపాన్ని వెలిగించి, తెలుగు వారి సృజనాత్మకతకు అనధికార పీఠం ఏర్పరిచారు. ఆ పీఠం మీద ఆసీనులై ఇటీవల వారు గురజాడ వారి ప్రసిద్ధ నాటకం ఎంతో కాలం శ్రమించి అనువదించారు. లోగడ కొందరు ఆంగ్లంలో అనువదించినా, ఈ అనువాదానికి ప్రత్యేకత ఉంది. వెల్చేరు వారు అందజేసిన సమాచారం ప్రకారం కొందరు విదేశీయులు, పరభాషా భారతీయులు ఈ గ్రంథం

ఈ రూపంలో అంతర్జాతీయ పఠిత ముందు ఉంచటంలో సహకరించారు. దీనిని *పెంగ్విన్* వంటి ప్రసిద్ధ సంస్థ ప్రచురించింది.

**2**

ఒక సాహిత్య గ్రంథాన్ని అనువదించేటపుడు లక్ష్యభాషా పాఠకులకు మూలభాషా సమాజాన్ని, సంస్కృతిని అర్థం చేసుకోటానికి అందునా ప్రాచ్య, ప్రాశ్చాత్య సమాజాలమధ్య అంతరం వల్ల కలిగే ఇబ్బందులను తొలగించటానికి అనువాదకులు కొంత వివరణ ఇవ్వటం ఆదర్శవంతమైన నమూనా. వెల్చేరువారు 291 నుంచి 342 పేజీలలో ఈ పని చేసారు. అంతేకాక గ్రంథ వైశిష్ట్యతను, ఆ భాషలోని ఆలోచనాపరుల అభిప్రాయాలను, దానికి గల ప్రాశస్త్యాన్నీ పరిచయం చేసి అన్య భాషా పఠితలకు గౌరవమూ, కుతూహలమూ కలిగించవచ్చు. వెల్చేరు వారు ఈ పని చేయలేదు. ఈ పుస్తకం వచ్చిన సందర్భాన్ని వివరించుతున్నానని ప్రకటించి, ***వంద ఏళ్లకు పైబడి తెలుగు సాహిత్యలోకం ఈ గ్రంథాన్ని అపార్థం చేసుకొందని నమ్మించటానికి తన యావచ్ఛక్తులూ ఉపయోగించారు.***

ఈ విషయాన్ని తెలుగు పాఠకుల ముందు ఉంచి వారిని ఆలోచింపజేయటం అర్థవంతమైన పని. దానికి వారు తెలుగులో వ్యాసం రాసి వేరేగా చర్చకు పెట్టడం ప్రజాస్వామిక హక్కు, ప్రజాస్వామ్యం పట్ల గౌరవమూ అవుతుంది. **మార్క్సిస్టులనబడే ఒక గుంపు తెలుగు సాహిత్యంలో చర్చను చంపేసి,** అభిప్రాయాల రుద్దుడు ఎజండాను అమలు చేసారని ఈ వ్యాసంలో చెప్పకుండా చెప్పిన వెల్చేరు వారు చేసినదేమిటి? వారు ప్రజాస్వామిక చర్చకు ఏ ప్రయత్నం చేయకపోగా, అనువాదం చేస్తూ, దానిని పరభాషా పాఠకులు స్వంత వివేచనతో అర్థం గ్రహించటానికి స్వేచ్ఛ, వీలు ఇవ్వకుండా 245 నుంచి 290 పేజీల మధ్యలో 45 పేజీల సుదీర్ఘ వ్యాసం వారికి అడ్డంగా పెట్టారు. Readers sensibilities లో shift కవి లేదా రచయిత పట్టించుకోటంతో అసలు




*ఆధునికత* ప్రారంభమైనదని ఈ వ్యాసంలో వారు చేసిన సిద్ధాంతాన్ని వారైనా పట్టించుకుని ఉంటే పరభాషా పఠితల sensibilities, ఆకళింపు శక్తి మీద గౌరవం, నమ్మకమూ వారికి ఉంటే ఈ వ్యాసం ఈ పుస్తకంలో చేర్చేవారు కారు. ఇందరు పెద్దలు ఇంత శ్రద్ధాసక్తులతో ఉమ్మడికృషి చేసినపుడు ఈ విషయం ఒక్కరికైనా తట్టకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. వారందరికీ ఉమ్మడి ఎజండా ఏమైనా ఉన్నదా అన్న సందేహం కలుగుతుంది. ఇలా ఓ సాహిత్య గ్రంథ అనువాదంలో ఇలాంటి వ్యాసం చేర్చటం నేనెన్నడూ గమనించలేదు. ఈ విషయంలో నా ఎరుకకి గల పరిమితులు నాకు తెలును. ఎరిగిన నిష్ణాతులు ఈ సంప్రదాయం గురించి చెపితే, ఇలాంటి చర్చలో పాటించబడే పరిమితులు కూడా వివరించితే నా బోటివారికి ఉపయోగంగా ఉంటుంది.

**3**

**ఈ సుదీర్ఘ వ్యాసంలో వెల్చేరు చెప్పిన విషయాలేమిటి?**

అ) గురజాడ వారి గురించి మాటలాడేటపుడు వలస వాదం, ఆధునికతల గురించి మాటలాడక తప్పదు. ఆధునికత వలస పాలనతో ఆరంభమయిందని చాలామంది నమ్ముతారు. ఆంగ్లపాలన నాటికి భారతీయులు నైతికంగా పతనమయారని సామాజిక పునరుద్ధరణ వలసపాలనలోనే ఆరంభమయిందని భారతీయ మేధోవర్గం (elite) నమ్మింది. భారతీయులు మూఢవిశ్వాసాలలో, అనైతికతలో కూరుకుపోయి, మానవ విలువలకు స్పందించే శక్తినీ, మారేశక్తిని కోల్పోయారని వారు నమ్మారు. వంగదేశంలో వలసపాలకులు ఈ భావాలను విత్తారు. వారికి ప్రతినిధులు రాజారామమోహనరాయ్, ఆయన బ్రహ్మసమాజీకులు. టాగూర్ తండ్రి దేబేంద్రనాథ్ టాగూర్ బ్రహ్మసమాజం బాధ్యతలు చేపట్టారు. ఆ ప్రభావంలోని టాగూర్ భారతీయ సాహిత్యంలో వలస ఆధునికతకు కారకుడు. పాలకుల మద్దతు వల్ల ఆయన ప్రభావం భారతదేశమంతటా వ్యాపించింది.

*ఆ) తెలుగు సాహిత్యం టాగూర్ ప్రభావంలో నడిచింది. నవ్య, ఆధునిక అన్న పదాలతో కవులు తమ కవిత్వాన్ని గుర్తించటానికి ఇష్టపడ్డారు. గురజాడతో ఆరంభించి కవులు తమను తాము*


వెల్చేరు నారాయణరావు

*వైతాళికులుగా చీకటి ముగిసి నూతన భావాలతో ఉదయించిన వెలుగు రేఖలను గానంచేసే వారిగా అభివర్ణించుకున్నారు.*

ఇ) తెలుగు సమాజం బ్రహ్మసమాజ ప్రభావంలో నడిచింది. దీనికి నాయకుడు కందుకూరి. ఈయన సాహిత్యాన్ని తన భావాలకు ప్రచారసాధనంగా వాడుకున్నాడు. ఈయన చేసినది బ్రాహ్మణకులం లోని స్త్రీల వితంతు వివాహాలు, ఏంటీ నాచ్ పేరిట వేశ్యాకులం స్త్రీల వ్యతిరిక్తత అనే రెండు చిన్నసైజు కుల సంస్కరణలు. దీనికి సాంఘిక సంస్కరణలు అనే పెద్దపేరు పెట్టుకున్నాడు. ఈయన ఉన్న రాజమండ్రి ఆంగ్లేయ కలెక్టర్ ప్రత్యక్షపాలనలో ఉంది. ప్రజాభిప్రాయంలో, నాయకత్వ నిర్మాణంలో తమ పాలితులలో వస్తున్న మార్పులను గమనించిన వలస ప్రభుత్వం కందుకూరిని ప్రోత్సహించింది. దానితో తన పుస్తకాలను పెద్ద ఎత్తున అమ్ముకోగలిగాడు. దానివల్ల సాహిత్యాన్ని శాసించగలిగాడు. వలస పాలనా కేంద్రమైన మదరాసులో సాహిత్య వాతావరణం పూర్తిగా ఆయన ప్రభావంలో నడిచింది.

ఈ) గురజాడ ఈ సంస్కరణలకు బద్ధ వ్యతిరేకి. ఏ ఆధునికత పేరిట వలస పాలకులు భారతీయ సమాజం ఆత్మవిశ్వాసం కోల్పోయేటట్టు చేసి ఈ సంస్కరణలకు కారణమయారో ఆ వలస ఆధునికతకు చెందినవాడు కాదు గురజాడ. ఆయన కన్యాశుల్కంలో పాత్రలు ఆనాటి సమాజపు ఆత్వవిశ్వాసానికి ప్రతినిధులు అంటూ వెల్చేరు ఇలా అంటారు.

These characters are dynamic, enterprising, creative, funny, intriguing, tough, and they seem to have good time besides. Apparao is not presenting a society that is deteriorating, nor is it in any moral crisis. And if there is an occasional violation of the moral order, the play strongly suggests that this society itself is capable of setting it right with a strong sense of purpose and determination. Clearly this is not a society in need of social reform.

ఉ) గురజాడ వలసపూర్వ ఆధునికతకి వారసుడు. వ.పూ.ఆధునికతకి కేంద్రం కాముకత్వం (sexuality). దీని గురించి వెల్చేరువారి వివరణను నా ఆలోచనలనూ తరువాత తెలియజేసుకుంటాను.

ఊ) అప్పారావు వలస పూర్వ ఆధునికుడు కావటానికి విజయనగర పరిస్థితులు కారణం. అది బ్రిటిష్ వారి చలవ వలన మహారాజు అనిపించుకునే ఒక జమిందారు రాజధాని. ఆయన పూర్వ సాంప్రదాయ సంస్కృతిని కొనసాగిస్తూ సంగీతం, సంస్కృత, పర్షియన్ సాహిత్యాలు, కళలు వంటివాటిని ఆదరించాడు. వాటితో బాటు ఆధునిక ఆంగ్ల పాఠశాలను కూడా ఏర్పరిచాడు. లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా బాల్యవివాహాల రద్దు చట్టాన్ని స్పాన్సర్ చేసాడు. ఆయన సంస్కరణాభిలాష ఆంగ్ల పాలకులకోసం ఏర్పడినది. వారిని మెప్పించటానికి రాజు రాయించాడు. రాజు ముందు తలఎత్తి నించోటం కూడా చెయ్యని, లౌక్యంలో ఆరితేరిన గురజాడ రాజాజ్ఞపై కన్యాశుల్కాన్ని 1892లో రాసాడు. 1897లో రాజు మరణించాక గురజాడకి స్వతంత్రం లభించింది. రాజుగారి వితంతు సోదరి అప్పల కొండమాంబతో (అప్పలకొండమాంబ 1848లో గురజాడ కన్న 14 ఏళ్లముందు పుట్టారు) సేవకులందరూ వెళ్లిపోయాక గురజాడ రాత్రిళ్లు గడిచాయి. వైన్ తాగి, మాంసం తినిన గురజాడ శారీరకంగా బలహీనుడు కావటం వల్ల సంభోగించలేదని తన స్నేహితులతో చెప్పుకునేవాడు. సానుల ఇళ్లలో గడిపినా వారిని పరిశీలించటానికి మాత్రమే వెళ్లానని చెప్పుకున్నాడు. అలా కొత్త స్వాతంత్ర్యంలో రెండవ కన్యాశుల్కం రాసాడు.

ఎ) రెండవ కన్యాశుల్కం గురించి చాలా సుదీర్ఘంగా చర్చించి తన వాదనతో అనేక నాటక సన్నివేశాలకు తన వివరణ ఇచ్చారు వెల్చేరు. నాకు అర్థమైన మేరకు దాని సారాంశం కందుకూరి రెండు సంస్కరణలను (వితంతు వివాహాన్ని గిరీశం పాత్ర ద్వారానూ, ఏంటి-నాచ్ ఉద్యమాన్ని మధురవాణి పాత్ర ద్వారానూ) ఎండగట్టారు గురజాడ. వెల్చేరు వారు ఈ వ్యాసంలో తమ ఉద్వేగాలను దాచుకోలేక పోయినపుడు వాడిన భాషలో నా అభిప్రాయాన్ని చెప్పవలసివస్తే -సాంఘిక సంస్కరణలకు, **నూతన భావాలకు వైతాళికుడిగా గురజాడను చెప్పుకునే వందేళ్ల ఆలోచనాపరుల పట్ల ఎలాంటి మర్యాదలూ పాటించకుండా చీల్చి చెండాడి కొట్టిపారేసి ఆనంద తాండవం చేసారు వెల్చేరు.** నేను అలా అర్థం చేసుకోటానికి కారణమైన కొన్ని వాక్యాలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+November+2015**

* * *